# నగరంలో ఎసిటి ఇంటరాక్షన్ టెలివిజన్ కార్యకలాపాలు

బెంగుళూరు, ఫిబ్రవరి 26 (ఆన్‌లైన్) : బెంగుళూరు ప్రధాన కేంద్రంగా ఎసిటి టెలివిజన్ తొలి ఇంటరాక్షన్ సేవలను ప్రారంభించింది. బ్రాడ్‌బాండ్ కనెక్షన్ ద్వారా ఇంటర్నెట్ ప్రొటోకాల్‌తో డిజిటల్ కన్నా అత్యుత్తమ నాణ్యతా సేవలు ప్రేక్షకులకు అందుబాటులోకి రానున్నాయి. ఈ విషయాన్ని ఎసిటి టెలివిజన్ మేనేజింగ్ డైరెక్టర్ సుందర్ రాజు నగరంలో గురువారం పాత్రికేయులకు చెప్పారు.

ఈ రంగంపై రు 450 కోట్ల రూపాయలను పెట్టుబడిగా పెడుతున్నట్లు రాజు వెల్లడించారు. ఎసిటి ఇంటరాక్టివ్ టివి వినియోగదారుడు తన ఇష్టం వచ్చిన ఛానెల్‌ను తిలకించే అవకాశం ఉంటుందని అంతేకాగ మూడు భారతీయ భాషలకు చెందిన సుమారు 4వేల సినిమాల లైబ్రరీనుండి తనకు కావాల్సిన చిత్రాన్ని తిలకించే సదుపాయం ఉంటుందన్నారు. ప్రతినెలకు కేవలం రు 300 రూపాయల రుసుము చెల్లించి ఖాతాదారులు ఈ కొత్త సేవలను పొందవచ్చునన్నారు.